# మనస్సు

మనస్సు ఒక దూది పింజ
తేలిపోతూంది ఆకాశ హర్మ్యాల వెంట
దూర దూర తీరాలకు
కనుచూపు మేరకందనంత.

మనసు ఒక నీలి మేఘం
జల జల రాలే కన్నీళ్ళే వర్షధార
మనసు పాడే మౌన గీతమే గంభీర మేఘ ఘర్జన

మనసు ఒక అద్దం
లోన  దాగదు ఏ రహస్యం
అంతా తేటతెల్లం నిర్మలం
అయినా మనసంటే ఏమిటో
ఇప్పటికి ప్రశ్నార్థకం!

మనసు ఓ అఘాధం
లోతెంతో తెలియదు
ఉప్పొంగే లావా
చెలరేగే భావావేశం
రెంటికీ లేదేగమ్యం.

ఓసి మనసా
నీవేమిటో నీకు తెలుసా?
నువ్వున్నది పిడికెడంత
అయినా నీలో ఆశలు కొండంత!

స్వార్ధంతో నిండి
తావేలేదు నీకు
అయినా ఎప్పుడూ
అంతా నీ సొంతం అంటావెందుకు?

- డా. ఎక్కలదేవి సంధ్యారాణి